సంపుటి: 1 | సంచిక: 138 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in శనివారం, 17 డిసెంబర్ 2022

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

సుప్రీం కోర్టుకు నేటి నుంచి సెలవులు

డిసెంబర్ 17 నుండి జనవరి ఒకటి వరకు..

వెకేషన్ బెంచ్ ఉందన్న సీజేఐ

సుదీర్ఘ కోర్టు సెలవులు అంత అనుకూలం కాదనే భావన ప్రజల్లో ఉంది: న్యాయ శాఖ మంత్రి రిజిజు

న్యూఢిల్లీ, డిసెంబర్16 (యదార్థవాది) : సుప్రీంకోర్టుకి శీతాకాలం సెలవులను ప్రకటించారు. డిసెంబర్ 17వ తేదీ నుండి జనవరి ఒకటి వరకు ఏ సుప్రీంకోర్టు ధర్మాసనం అందుబాటులో ఉండదని సీజేఐ డి.వై. చంద్రచూడ్ శుక్రవారం ప్రకటించారు. శుక్రవారం సుప్రీంకోర్టుకి చివరి వర్కింగ్ డే. అయితే సెలవుల సమయంలో ప్రత్యేకంగా వెకేషన్ బెంచ్‌లను ఏర్పాటు చేసేవారు. కానీ ఈ సారి జనవరి ఒకటి వరకు ఏ బెంచ్‌లు ఉండబోవని సీజేఐ చంద్రచూడ్ న్యాయమూర్తులకు వెల్లడించారు. జనవరి 2వ సుప్రీంకోర్టులో సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కాబోవని అన్నారు. న్యాయం కావాలనుకునేవారికి సుదీర్ఘ కోర్టు సెలవులు అంత అనుకూలం కాదనే భావన ప్రజల్లో ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రకటించిన సంగతి తెలిసిందే. మరునటి రోజే

మిగతా 2లో..

పాడి అభివృద్ధికి 540.10 కోట్లు

రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్‌ప్రశ్నకు మంత్రి సమాధానం

న్యూఢిల్లీ,డిసెంబర్16 (యదార్థవాది) తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులకు

మిగతా 2లో..

ప్రజల మధ్యలేని ఎమ్మెల్యేలు, మంత్రులకు

చివరి హెచ్చరిక

మార్చి నాటికి మంచి మార్కులు తెచ్చుకోవాల్సిందే..

గడపగడపకు చొచ్చుకుపోవాలి: సీఎం జగన్

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలి

రానున్న రోజుల్లో మరింతగా ప్రజల్లోకి వెళ్లాలి

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై జగన్ సమీక్ష

అమరావతి డిసెంబర్ 16 (యదార్థవాది) గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మార్చి నాటికి పూర్తి చేయాలని సిఎం జగన్ ఎమ్మెల్యే లను ఆదేశించారు. 32 మంది ఎమ్మెల్యేలు తక్కువ రోజులు పాల్గొన్నారని, రానున్న రోజుల్లో వారు మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఎవరూ అలక్ష్యం చేయొద్దు. మార్చి నాటికి పూర్తిస్థాయి నివేదికలు తెప్పిస్తానని సీఎం అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించి.. అక్కచెల్లెమ్మలు కోరేందుకు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ నియోజక వర్గాల సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో ఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ కాగా, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల ప్రతి ఇంటికీ జరిగిన మేలును వివరించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మే 11న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల సమన్వయకర్తలు ప్రారంభించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం చేసిన మేలును అక్కా చెల్లెమ్మలకు వివరించడానికి ఇంటింటికీ వెళుతున్న ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల

మిగతా 2లో..

ప్రపంచ సంస్థలకు... హైదరాబాద్ నిలయం

- సాహకారమైన విజన్ 2020 చంద్రబాబు
- హైదరాబాదులో ఐఎస్ బీ ఆవిర్భావ వేదుకలు
- ముగింపు సభకు చంద్రబాబు హాజరు

హైదరాబాద్ డిసెంబర్ 16 (యదార్థవాది) విజన్ 2020 నేడు సాకార మైందని వ్యాఖ్యలు టీడీపీ అధినేత చంద్రబాబు నేడు హైదరాబాదులోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ) 20 ఏళ్ల ఆవిర్భావ వేదుకల ముగింపు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఐఎస్ బీ ప్రాంగణంలో

మిగతా 2లో..

ఢిల్లీలో సామాన్యుడికి... అందుబాటులో కేసీఆర్

జాతీయ కార్యాలయం సందర్భంగా అభినందనల వెల్లువ

న్యూఢిల్లీ,డిసెంబర్16 (యదార్థవాది) ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించడంపై సీఎం కేసీఆర్‌కు అభినందనల వెల్లువెత్తుతున్నాయి. పలువురు నాయకులు,ప్రముఖులు కలసి అభినందిస్తున్నారు. వీరిలో పోశారం శ్రీనివాస్‌రెడ్డి, వేద్ గంధ గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే హన్మంత్ షిండే, డీసీసీబీ చైర్మన్

మిగతా 2లో..

ఇంటెలిజెన్స్ నిఘాలో ఆ కార్పొరేషన్లు

తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ భూములు, పార్కులు ఆక్రమణలపై నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. నాయకులపై కార్పొరేటర్ల పై, వారి కదలికలపై నిఘా పెట్టినట్లు సమాచారం?

ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 362 ఎకరాలు ఎక్కడ?

మేడిపల్లి డిసెంబర్ 16 (యదార్థవాది) కోట్ల రూపాయల విలువైన వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అధికార పార్టీకి చెందిన గులాబీ నేతలు, నాయకులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ల భర్తలు, మేయర్ అధికారం అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారనే పక్క సమాచారంతో రాష్ట్ర విజిలెన్స్ అండ్

మిగతా 2లో..

రాష్ట్రపతి పర్యటనపై సిఎస్ సమీక్ష

హైదరాబాద్ డిసెంబర్16 (యదార్థవాది) : దక్షిణాది పర్యటన లలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో నవంబర్‌లో పాటు మరిని రెండురోజులు పర్యటించనున్నారు. ఈ మేరకు తంఖికారులు నిశ్చితంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి మరు రోజుల పాటు రాష్ట్రంలోనే రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారులు ఇప్పటికే ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 26న హైదరాబాద్‌కు చేరుకోనున్న రాష్ట్రపతి ముర్ము అదే రోజు రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం పెద్దగోపులారం గ్రామంలో చేనేత కార్మికులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11.30 గంటలకు రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు రాష్ట్రపతి నిలయంలో ప్రముఖులతో సమావేశం

మిగతా 2లో..

షర్మిలలో వైఎస్ రక్తం

భయం ఆమెకు తెలియదు: విజయమ్మ

- పాలేరు ఇక మంచి అభివృద్ధికి,సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్
- వైయస్సార్ టిపి కార్యాలయానికి భూమి పూజ

ఖమ్మం/పాలేరు డిసెంబర్ 16 (యదార్థవాది) తెలంగాణ బొట్టిల్ పర్వీల ఆని,పాలేరు తెలంగాణను పాలించే ఊరు అవుతుందని పాలేరు ఇక నుంచి అభివృద్ధికి,సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ అవుతుందని హామీలు కురిపించారు వైస్ విజయమ్మ,శుక్రవారం పాలేరులో వైయస్సార్ టిపి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజా జరిగింది.ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ,తెలంగాణలో వెనుకబడిన వర్గాల బాగు కోసం,నిరాదరణకు గురైన వర్గాల బాగు కోసం తొలిమెట్టు అని,ప్రజలకు మంచి చేయాలని,వారి జీవితాలు బాగు చేయాలని

మిగతా 2లో..

సరిహద్దులో... మావోయిస్టుల కట్టడి అభినందనీయం : డీజీపీ

కొత్తగూడెం డిసెంబర్ 16 (యదార్థవాది) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి మావోయిస్టులు తెలంగాణలో అడుగు పెట్టకుండా అడ్డుకట్ట చేయడంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీసులు, ప్రత్యేక బృందాలు కనబరుస్తున్న పనితీరు అభినందనీయమని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. ఇదే స్ఫూర్తితో వారి కదలికలను పసిగడుతూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిలువరించాలన్నారు. ఉభయ జిల్లాల పరిధిలో మావోయిస్టు కార్యకలాపాల నిర్మూలనకు చేపడుతున్న కార్యాచరణపై గురువారం కొత్త గూడెంలోని హేమచంద్రాపురం

మిగతా 2లో..

100 రోజులు 2600 కిలోమీటర్లు

రాజస్థాన్‌లో కొనసాగుతున్న రాహుల్ యాత్ర

జైపూర్,డిసెంబర్16 (యదార్థవాది) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర శుక్రవారం వంద రోజుల మైలురాయి చేరుకుంది. రాహుల్ దాదాపు 2,600 కిలోమీటర్ల నడిచిన తర్వాత, ఈ యాత్ర 100 రోజులు పూర్తి చేసుకుంది. రాహుల్ గాంధీ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజస్థాన్‌లోని మానా హైకోర్టు దౌసా నుంచి వందో రోజైన శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో యాత్రను పునఃప్రారంభించి చారు. భారత్ జోడో యాత్ర 100 రోజుల మార్కు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కాంగ్రెస్ అధికారిక ట్విట్టర్ టీమ్ '100 రోజుల యాత్ర'గా మార్చారు. కాగా, మానా హైకోర్టు నుంచి

మిగతా 2లో..

పార్లమెంటు సాక్షిగా కేంద్రం అబద్ధాలు

- బల్క్ డ్రగ్ ప్రాజెక్టుపై కేంద్రానివి రెండు నాల్కల ధోరణి
- ప్రాజెక్టు ఇచ్చామంటూనే లేదంటున్నారు ?
- బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ ఇస్తారా.. లేదా ?
- పార్లమెంట్ లో కేంద్రంపై నామ మండిపాటు

2లో..

న్నారు.ప్రజల బాధలను తీర్చండని అడిగితే కొట్టి, తిట్టి, ఈడ్డుకెళ్లారున్నారు.ఎన్ని చేసినా వైఎస్ రక్తం దేనికి భయపడదన్నారు.ఎన్ని నిర్బంధాలు సృష్టించినారైతులను కాపాడు దొరా అని అంటే అరెస్ట్ చేశారన్నారు.ప్రజల బాధలను తీర్చండని అడిగితే కొట్టి, తిట్టి, ఈడ్డుకెళ్లారున్నారు.ఎన్ని చేసినా వైఎస్ రక్తం దేనికి భయపడదన్నారు. ఎన్ని నిర్బంధాలు సృష్టించినా అరెస్టులు చేసినా ప్రజల నుంచి తెలంగాణ నుంచి షర్మిలను వేరు చేయలేరన్నారు. పాలేరు తెలంగాణను పాలించే ఊరు అవుతుందని,పాలేరు ఇక నుంచి అభివృద్ధికి,సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ అవుతుందని ధీమా వ్యక్తం చేసారు.ఊరు అవుతుందని,పాలేరు ఇక నుంచి అభివృద్ధికి,సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

పాడి అభివృద్ధికి 540.10 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన సమాచారమివ్వాలని రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. దీంతో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల పూర్తి వివరాలను అందించారు. వాటి ప్రకారం.. పాడి పరిశ్రమకు సంబంధించిన నాలుగు రకాల పథకాల ద్వారా 2022`2023 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రూ.540.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడైంది. అంతకుముందు మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ రాష్ట్ర పాడిరంగం వికాసానికి భారీగానే బడ్జెట్ ను కేటాయించినట్లు గణాంకాలను బట్టి స్పష్టమైంది. 2019`2020 ఆర్థిక సంవత్సరంలో రూ.651.05 కోట్లు, 2020`2021లో రూ.395.98 కోట్లు, 2021`2022లో రూ.542.91 కోట్లను కేంద్ర సర్కారు తెలంగాణ పాడి రంగానికి సమకూర్చిందని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల వివరించారు.

వందరోజులు... 2,600కిలోమీటర్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యే 100వ రోజు యాత్ర ఉదయం 11 గంటలకు గిరిరాజ్ ధరన్ ఆలయం వద్ద రాహుల్ కొన్ని గంటలు విరామం తీసుకుంటారు. యాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి 7 గంటలకు లైవ్ కాన్సర్ట్ నిర్వహించారు దీనికి రాహుల్ గాంధీ హాజరైనారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నిర్వహించ తలపెట్టిన 'భారత్ జోడో యాత్ర' సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమైంది. ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లను దాటుకొని రాజస్థాన్‌లోకి ప్రవేశించింది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 12వ రోజు యాత్ర కొనసాగుతోంది. రాజస్థాన్‌ను కవర్ చేసిన తర్వాత ఈ నెల 21 న హర్యానాలోకి ఈ యాత్ర ప్రవేశిస్తుంది.

ఢిల్లీలో సామాన్యుడికి... అందుబాటులో కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

పోచారం భాస్కర్‌రెడ్డి, మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావు తదితరులు ఢిల్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి అభినందనలు తెలియజేసారు. అలాగే మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జాతీయ కార్యదర్శి ప్రజ్ఞా తదితరులు ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛ అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం ఢిల్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన వారిలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, మాణిక్‌రావులు ఉన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన మండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నేతలు బూడిద భిక్షమయ్యగౌడ్, పల్లె రవికుమార్ తదితరులు అభినందనలు తెలిపారు. ఢిల్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసిన తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే నేత ఆస్కాని మారుతీసాగర్ తదితరులు అభినందనలు తెలిపారు. సీఎం కేసీఆర్‌ను కలిసిన ఏపీకి చెందిన లాడుగు గోవిందరావు. చిత్రంలో గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు తదితరులు ఢిల్లీలో సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్,అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్,టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు ఢిల్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

ప్రజల మధ్యలేని ఎమ్మెల్యేలు, మంత్రులకు

చివరి హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

సమన్వయ కర్తలకు గడపగడపలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరును సమీక్షించి, ఎమ్మెల్యేలు, సమన్వ యకర్తల అభిప్రాయాలను తెలుసుకుని ఆ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతినెలా సీఎం వైఎస్ జగన్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పనితీరు మెరుగుపడని నేతలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాస్ట్ వార్నింగ్ ఇచ్చారు. వచ్చే ఏడాది మార్చి లోపు పనితీరు మెరుగుపరుచు కోవలని సూచించారు. ప్రజల ఆశీస్సులు కోరేందుకు చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. పార్టీలో ఇంటర్నల్ రిపోర్టును వారి ముందుంచారు. మొత్తం 32 మంది నేతల పనితీరు బాగోలేదని సూచించారు. పార్టీ కోసం తక్కువ సమయం కేటాయిస్తు న్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి మీటింగ్ మార్చిలో ఉంటుందని.. అప్పటి వరకు పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. పెన్షన్ పెంపు కార్యక్రమం పెద్ద యెత్తున చెయ్యాలన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి పెన్షన్ పెంపు వివరించాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించాలన్నారు. అయితే, పనితీరు మెరుగుపరుచుకోని నేతల పేర్లను సమావేశంలో సీఎం జగన్ చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. వీరిలో మంత్రులు అప్పలరాజు, రజిని, అమర్నాథ్ రెడ్డి,బొత్స సత్యనారాయణ,అంబటి రాంబాబు, మంత్రి గుమ్మనూరు జయరాం ఉన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఇక్బాల్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్. నిడదవోలు, కందుకూరు ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా సమాచారం. వైసీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాల వల్ల ప్రతి ఇంటికీ జరిగిన మేలును వివరించడమే టార్గెట్‌గా సీఎం జగన్ ఆదేశాల మేరకు మే 11న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల సమన్వయకర్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరును సమీక్షించి, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల అభిప్రాయాలను తెలుసుకుని ఆ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించడమే టార్గెట్‌గా ప్రతినెలా సీఎం వైఎస్ జగన్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యేలు, వైసీపీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో ఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.

నాడు తాను విజన్ 2020 అన్నప్పుడు చాలా మంది ఎగతాళి చేశారని, 420 అని వ్యంగ్యం ప్రదర్శించారని వెల్లడించారు. గతంలో అప్పటి మలేషియా ప్రధాని మహతీర్ మహ్మద్ విజన్ 2020 గురించి చెప్పారని, ఆయన సలహా మేరకు విజన్ 2020 రూపొందించామని తెలిపారు. విజన్ 2020 కల నేడు సాకారమైందని తెలిపారు. విజన్ 2020లో భాగంగా ప్రారంభించిన సంస్థలు ఇప్పుడు ఉజ్జ్వలంగా ప్రకాశిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఓసారి తాను మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో అన్న మాటలను చంద్రబాబు ప్రస్తావించారు. భారతీయులు పుట్టుకతోనే గణితంలో ప్రజ్ఞావంతులు. వారికది వారసత్వంగా వస్తుంది. ఇక బ్రిటిష్ వాళ్లు మనదేశంలో కోహినూర్ డైమండ్ సహా అన్నీ తీసుకెళ్లారు కానీ, వాళ్ల ఇంగ్లీషును ఇక్కడ వదిలి వెళ్లారు. దాన్ని మాత్రం తీసుకెళ్లలేక పోయారు. ఆ ఇంగ్లీషు, గణితం కలిసి తిరుగులేని కాంబినేషన్ గా అవతరించాయి. భారతీయులను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అగ్రగామిగా నిలిపాయి. 100 శాతం భారత్ బలం ఇదేనంటూ బిల్ గేట్స్ దీన్ని అంగీకరించారు" అని వివరించారు. ఆ తర్వాత కాలంలో మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం ఉన్న సియాటిల్ నగరానికి వెళ్లానని, బిల్ గేట్స్ తో స్నేహం పెంచుకున్నానని, ఇదంతా రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ ను తీసుకువచ్చేందుకేనని చంద్రబాబు వెల్లడించారు. 10 నిమిషాలు అపాయింట్ మెంట్ ఇచ్చిన బిల్ గేట్స్ తో 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. మైక్రోసాఫ్ట్ వస్తే ఇతర సంస్థలు వస్తాయని తనకు తెలుసని అన్నారు. 20 ఏళ్ల కిందట నగరంలో సెంట్రల్ యూనివర్సిటీ ఒక్కటే ఉండేదని, ఇప్పుడు ప్రపంచ

స్థాయి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని చంద్రబాబు చెప్పారు. ఈ క్రమంలో ఐఎస్ బీ ఏర్పాటు సాధ్యమైందని, ఎంతో శ్రమించాక హైదరాబాదులో ఐఎస్ బీ స్థాపించాలన్న కల సాకారమైందని వివరించారు. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలోనే పనులు సమకూరతాయన్న సూత్రాన్ని నమ్మానని చంద్రబాబు వెల్లడించారు. అందరు పారిశ్రామికవేత్తలను సంతృప్తిపరిచి ఐఎస్ బీని తీసుకువచ్చామని, అంతకుముందు పారిశ్రామికవేత్తలు ముంబయి, చెన్నై, బెంగళూరు నగరాలు తిరిగి చివరికి హైదరాబాద్ వచ్చారని వివరించారు. అడిగిన వెంటనే రూ.5 కోట్లు సాయం చేసిన ఫార్మా కౌన్సిల్ ఇక్కడకు వచ్చేలా చేశామని స్పష్టం చేశారు. 20 ఏళ్ల కిందట హైదరాబాద్ తో నేటి హైదరాబాద్ ను పోల్చితే ఊహకందని మార్పు చోటుచేసుకుందని పేర్కొన్నారు. ఐటీ, బయోటెక్ రంగాల్లో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించిందని, బయోటెక్నాలజీలో జీనోమ్ వ్యాలీ కొత్త విప్లవం సృష్టించిందని తెలిపారు. 162 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) హైదరాబాద్ కు మణిహారం అని చంద్రబాబు అభివర్ణించారు. ఓఆర్ఆర్ పక్కన వచ్చిన పచ్చదనం హైదరాబాద్ కు గ్రీన్ సిటీ అవార్డు తెచ్చిపెట్టిందని అన్నారు. ఇప్పుడు తాను కొత్తగా ప్రతిపాదిస్తున్న సిద్ధాంతం 'డెమొగ్రాఫిక్ అడ్వాంటేజ్' అని చంద్రబాబు తెలిపారు. భారత్ లో ఉన్న అధిక జనాభాను, ముఖ్యంగా యువతను ఉపయోగించుకుని అభివృద్ధి పథంలో పయనించడమే ఈ డెమొగ్రాఫిక్ అడ్వాంటేజ్ అని వివరించారు. యూరప్, జపాన్ దేశాల్లో ప్రజల్లో అత్యధికులు వృద్ధాప్యంలోకి చేరుకుంటున్నారని, వాటితో పోల్చితే భారత్ కు ఉన్న ఆధిక్యత యువత అని, వారిని అవకాశాలుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతీయులు అధిక తలసరి ఆదాయం ఉన్నవారిగా మారతారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ కూడా అంతర్జాతీయ స్థాయిలో టాప్-3లో ఉంటుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి భారత్ బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు.

ఇది చంద్రబాబు తీర్చిదిద్దిన విద్యాసంస్థ.. ఐఎస్ బీ డీన్ మదన్ పిల్లుట్ల

జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ బీ డీన్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ, ఐఎస్ బీ చంద్రబాబు తీర్చిదిద్దిన సంస్థ అని కొనియాడారు. ఐఎస్ బీ సాధించిన పురోగతి చూసి చంద్రబాబు ఎంతో సంతోషించారని వెల్లడించారు. ఐఎస్ బీలో 11 ఏళ్ల కిందట చంద్రబాబు ఓ చెట్టును నాటారని, ఇవాళ ఆ చెట్టును చూసి చంద్రబాబు ఎంతో ఆనందించారని డీన్ మదన్ పిల్లుట్ల వివరించారు. నాలెడ్జ్ ఎకానమీ, డిజిటల్ ఎకానమీ కోసం చంద్రబాబు కృషి చేశారని అన్నారు. తాను మలేసియాలో ఉన్నప్పుడు చంద్రబాబు ఒక బృందాన్ని మలేషియా పంపారని, తన రోల్ మోడల్ చంద్రబాబేనని డీన్ మదన్ పిల్లుట్ల పేర్కొన్నారు.ఐఎస్ బీ హైదరాబాద్ కు తలమానికంగా నిలిచిందని పేర్కొన్నారు. ఐఎస్ బీలో పరిశోధనలకు పెద్దపీట వేశామని, ఐఎస్ బీ అంతర్జాతీయస్థాయిలో మంచి పేరు తెచ్చుకుందని తెలిపారు. న్యూయార్క్, సియాటిల్, లండన్ వంటి చోట్ల ఐఎస్ బీ విద్యార్థులు ఉన్నారని, ఐఎస్ బీ విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని డీన్ వెల్లడించారు. ఐఎస్ బీ టాప్-10లో కాదు, టాప్ లో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారని ఆయన వివరించారు. హైదరాబాద్, పంజాబ్, ఇతర ప్రాంతాల సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, తెలంగాణలో టి-హబ్ తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. అటు, ఐఎస్ బీ అధికారులు మాట్లాడుతూ చంద్రబాబుతో తమకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు ఎంతో దార్శనికత ఉన్న నేత అని కీర్తించారు. ఐఎస్ బీ పురోగతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని వెల్లడించారు.

పార్లమెంటు సాక్షిగా కేంద్రం అబద్ధాలు

న్యూఢిల్లీ/హైదరాబాద్, డిసెంబర్ 16 (యదార్థవాది) తెలంగాణాకు దక్కాల్సిన బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టును ఎందుకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని నిగ్గదీశారు. బల్క్ డ్రగ్ పార్క్ అంశంపై శుక్రవారం జరిగిన చర్చలో ఎంపీ నామ పాల్గొన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం చూపిస్తున్న వివక్షతపై గర్జించి, వివక్షతపై నిలదీశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు, వసతులు పుష్కలంగా ఉన్నా మంజూరీలో ఎందుకు నాన్చుతున్నారని నామ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బల్క్ డ్రగ్ పార్క్ కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్ణీత సమయంలోనే కేంద్రానికి దరఖాస్తు చేసిందని, అయినా మంజూరీలో ఎందుకు వివక్షత చూపిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు, వసతులు కలిగిన హైదరాబాద్ నగరం ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంతో అనువైనదని, గతంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ విషయమై పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశారని నామ గుర్తు చేశారు. కరోన కీలక సమయంలోనే దేశానికి హైదరాబాద్ నుంచి భారీ ఎత్తున వ్యాక్సిన్లు సరఫరా చేసిన చరిత్ర తెలంగాణకు ఉందని అన్నారు. తెలంగాణాకు బల్క్ డ్రగ్ పార్క్ ను మంజూరు చేసే విషయంలో కేంద్రం రెండు నాల్కుల ధోరణిని అవలంభిస్తుందని దుయ్యబట్టారు. కేంద్రం పార్లమెంట్ సాక్షిగా ఈ అంశంపై అబద్ధపు ప్రకటన చేసి, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందన్నారు. కేంద్రం ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలంగాణకు బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టు ఇస్తున్నట్లు ఎక్కడా పేర్కొనలేదని, కానీ పార్లమెంట్ లో సంబంధిత కేంద్ర మంత్రి చేసిన ప్రకటనలో మాత్రం తెలంగాణకు ప్రాజెక్టు ఇస్తున్నట్లు, పైగా ఇందుకోసం రూ. 1000 కోట్లు కేటాయిస్తున్నట్లు అబద్ధపు ప్రకటన చేయడం దేనికి నిదర్శనమని నామ ప్రశ్నించారు. ఈ విధంగా కేంద్రం ఎందుకు వ్యవహరించాలని నామ నిగ్గదీశారు. పార్లమెంట్ లోపల ఒక రకంగా, లిఖిత పూర్వక స్టేట్మెంట్లో మరో రకంగా చెబుతున్నారని, ఇలా ఎందుకు చేస్తున్నారో స్పష్టం చేయాలని నామ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రం చేసిన ప్రకటన అస్పష్టంగా ఉందని,స్పష్టత లేదన్నారు. తెలంగాణ సమాజాన్ని అయోమయానికి గురిచేసే విధంగా ఉందన్నారు. అసలు తెలంగాణకు బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్టు మంజూరు చేస్తున్నారా ? లేదో స్పష్టం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ నగరం పెట్టింది పేరన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి బల్క్ డ్రగ్స్ను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్న తరుణంలో బల్క్ డ్రగ్ ప్రోత్సాహక పథకం కింద హైదారాబాద్లో ఈ ప్రాజెకు ఏర్పాటు అవసరమని అన్నారు. హైదరాబాద్ లాంటి చోట ఈ ప్రాజెక్టును నెలకొల్పడం వల్ల ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రతిపాదనలు ఏమిటో వెల్లడించాలని నామ కోరారు. ఇంత వరకు ఏఏ రాష్ట్రాలకు అనుమతి ఇచ్చి, నిధులు విడుదల చేశారో స్పష్టంచేయాలని పేర్కొన్నారు. అసలు ఇందుకు సంబంధించి, అర్హతా ప్రమాణాలు ఏమిటో వెల్లడించాలని నామ పట్టుబట్టిన నేపథ్యంలో కేంద్రం పార్లమెంట్ లో అస్పష్టమైన ప్రకటన చేసింది.

సరిహద్దులో... మావోయిస్టుల కట్టడి అభినందనీయం : డీజీపీ

మొదటిపేజీ తరువాయి..

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సమీక్ష నిర్వహించారు.తొలుత డీజీపీకి జిల్లా ఎస్పీ వినీత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.సమీక్ష సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో,కష్టపడే తత్వంతో రాష్ట్ర పోలీసులు సాధిస్తున్న విజయాలు జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జిస్తున్నాయన్నారు. శాఖాపరమైన సేవల్లో ప్రథమస్థానంలో నిలిచామన్నారు. నేర రహిత సమాజ నిర్మాణానికి మరింత శ్రమించాలన్నారు. తద్వారా అధిక పెట్టుబడులు, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించి భావి తరాలకు ఉద్యోగావకాశాలు కల్పించే క్రతువులో పోలీసులు తమవంతు బాధ్యతలను సమర్థంగా కొనసాగించాలన్నారు. సరిహద్దులో పనిచేసే అధికారులు నిరంతరం అప్రమత్తంగా మెలగాలన్నారు. స్థానిక ప్రజల సహకారంతో మావోయిస్టు వ్యవస్థ నిర్మూలనకు బాధ్యతగా విధులు నిర్వర్తించడం అభినందనీయమన్నారు.సీఆర్‌పీఎఫ్ సమన్వయంతో ఉభయ జిల్లాల పోలీసులు కనబర్చుతున్న పనితీరు బాగుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు మారుమూల గ్రామాల ప్రజలకు అందేలా కృషిచేస్తున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థ సాయంతో నేరస్థులను త్వరగా పట్టుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా డీజీపీ ప్రశంసించారు. కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ గ్రేహౌండ్స్ శ్రీనివాస రెడ్డి,నార్త్‌జోన్ అడిషనల్ డీజీపీ నాగిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ మహేశ్ చంద్ర లడ్డా, ఎస్ఐబీ ఆపరేషన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు,భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాల ఎస్పీలు ఎస్పీ వినీత్,సంగ్రామ్‌సింగ్ పాటిల్,కొత్తగూడెం, ములుగు ఓఎస్‌డీలు టి.సాయి మనోహర్,గౌస్ ఆలం,అడిషనల్ ఎస్పీ శోభన్‌కుమార్,ఏఎస్పీలు రోహిత్‌రాజు (భద్రాచలం), అశోక్‌కుమార్ (ములుగు), సుధీర్ కేకర్ (ఏటూరు నాగారం),సీఆర్‌పీఎఫ్ కమాండెంట్లు ప్రశాంత్ ధర్, సంజీవ్‌కుమార్,ఆరో టీఎస్‌ఎస్పీ బెటాలియన్ కమాండెంట్ రమణారెడ్డి, డీఎస్పీలు జి.వెంకటేశ్వరబాబు, రమణమూర్తి, సత్యనారాయణ,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటెలిజెన్స్ నిఘాలో ఆ కార్పొరేషన్లు

మొదటి పేజీ తరువాయి

ఎన్ఫోర్స్మెంట్ ఐదు రోజుల క్రితమే రంగంలో దిగినట్టు సమాచారం. మూడు సంవత్సరాల క్రితం ఉన్న ప్రభుత్వ భూములు లెక్కలు ఏంటి....? ప్రస్తుత ప్రభుత్వ భూములు లెక్కలు ఏంటి.....? అన్న కోణంలో సీక్రెట్ గా సమాచారం సేకరిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎన్ని అక్రమ లేఔట్ ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు.....?దానికి కారణమైన అధికారులు ఎవరెవరు....? ఎంత డబ్బు చేతులు మారాయో....? జంట కార్పొరేషన్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరెవరు కబ్జా చేశారో తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం గత వారం రోజులుగా ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్టు సమాచారం.అందులో భాగంగా రెండు మూడు రోజుల క్రితం మేడిపల్లి మండల తహసిల్దార్ ఆఫీస్ కార్యాలయానికి కొన్ని సర్వే నెంబర్ల ప్రకారం వివరాలు సేకరించినట్టు సమాచారం. మేడిపల్లి మండల తాసిల్దారు సంప్రదించగా అవునని ధ్రువీకరించారు. క్షేత్ర స్థాయిలో విజిలెన్స్ విభాగం అధికారులు కబ్జాకు గురైన వివరాలు సేకరిస్తున్నట్టు సమాచారం. ఆ భూములు ఎప్పటి నుండి ఎప్పటి వరకు కబ్జాకు గురయ్యాయి. కబ్జాకు కారణమైన నాయకులెవరెవరు. ఏ నాయకుడు ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎన్ని ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. అందులో మేయర్ పాత్ర ఎంత స్థానిక కార్పొరేటర్ల పాత్ర ఎంత వీరు ప్రత్యక్షంగా ఎంత మేరకు సహకరించారు.! వారి వారి పదవులను అడ్డుపెట్టుకొని పరోక్షంగా ఎంత మేరకు సహకరించారు. ఆయా సమయాలలో రెవెన్యూ అధికారులు. కిందిస్థాయి రెవెన్యూ అధికారుల పాత్ర ఎంత. పూర్తి స్థాయిలో ఆరా తీస్తూ రిపోర్టు తయారు చేస్తున్నట్టు సమాచారం. విజిలెన్స్ శాఖ తయారు చేసిన రిపోర్టులో దిమ్మతిరిగే నిజాలు బయటికి వస్తున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు....?

ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 362 ఎకరాలు ఎక్కడ.....?

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్, సాలార్జంగ్ కంచ ప్రభుత్వ భూములు మొత్తం 362 ఎకరాలు ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ భూములు సర్వేనెంబర్ 1 నుండి సర్వే నెంబర్ 21లలో వరకు విస్తరించి ఉన్నాయి. అవి సర్వే నెంబర్ 1,10,11 38 ఎకరాల 38 గంటల సీలింగ్ భూమి ఉన్నట్లు నమోదు అయింది. సర్వే నెంబర్ 10 లో 15 ఎకరాల 15 గంటలు, సర్వేనెంబర్ నెంబర్ 11 లో 15 ఎకరాల 10 గుంటలు, సర్వే నెంబర్ 1 లో 6 ఎకరాల 10 గుంటలు ఉండాల్సి ఉండగా అందులో విద్యుత్ సబ్ స్టేషన్ కు సుమారు 1 ఎకరం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం సుమారు 2 ఎకరాలు, డంపింగ్ యార్డ్ కొరకు 5 ఎకరాలు, సిపిఆర్ఐ రోడ్డు కోసం 2 ఎకరాలు, స్మశాన వాటిక కోసం కొన్ని గుంటల స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వ స్థలం 15 ఎకరాల 15 గంటలకు కంచ ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకుంది. మొత్తంగా చూసుకుంటే సర్వే నెంబర్ 10,11 ప్రభుత్వ ఆధీనంలో కంటికి కనపడే భూమి కోసం 25 ఎకరాలు ఎక్కడ లెక్కలు కనిపించడం లేదు. మిగతా 13 ఎకరాల సీలింగ్ స్థలం అప్పనంగా మాయమైందా ? లేక ఏ కబ్జాకోరు కబంధహస్తాల్లో చిక్కుకొని మాయమైందా, కబ్జాదారుల పని పట్టడానికి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రంగంలో దిగినట్టు సమాచారం. కబ్జాకోరుల సర్వే నెంబర్ల మాయాజాలం బెండు తీసి వారి కటకటాల పాలు చేయడానికి సమాచారం.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూమి హం ఫట్

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకుండా ప్రభుత్వ భూములను గాలికి వదిలేసి రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల వశం అయినట్లు తెలుస్తుంది. రెవెన్యూ విభాగాలు వీఆర్ఏ, వీఆర్వోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లతో కూడిన పటిష్టమైన యంత్రాంగం రెవెన్యూ సొంతం క్షేత్రస్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ ఇన్ని ఎకరాల కొద్ది సీలింగ్ భూములు అన్యాక్రాంతం అవడం పట్ల ప్రజల్లో తీవ్ర అగ్ర ఆవేశాలు పెల్లు భీకుతున్నాయి.

సుప్రీం కోర్టుకు నేటి నుంచి సెలవులు

మొదటిపేజీ తరువాయి..

సిజెఐ సెలవులను ప్రకటించడం గమనార్హం. గతంలో కూడా కోర్టు సెలవులపై వివాదం నెలకొంది. న్యాయమూర్తులు సౌకర్యవంతంగా సెలవులను ఆస్వాదిస్తారనే దురభిప్రాయం ఉందని మాజీ సిజెఐ ఎన్.వి.రమణ సహా పలువురు జడ్జీలు పేర్కొన్నారు. జడ్జీలు తాము ఇచ్చిన తీర్పుల గురించి పునరాలోచిస్తూ నిద్రలేని రాత్రులను గడుపుతారని జులైలో రాంచిలో జస్టిస్ ఎస్.బి. సిన్హా స్మారక ఉపన్యాసంలో మాజీ సిజెఐ ఎన్.వి.రమణ పేర్కొన్నారు.

రాష్ట్రపతి పర్యటనపై

సిఎస్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి విడిది కోసం ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై చర్చించారు. రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి మార్గంలో రోడ్డు మరమ్మతులు, బారికేడిరగ్ పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్, కంటోన్మెంట్ బోర్డు సీఈవోలను ఆదేశించారు. పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. రాష్ట్రపతి నిలయంలో ప్రొటోకాల్ అనుసరించి 24 గంటల పాటు విద్యుత్తు శాఖ, వైద్య బృందాలను నియమించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కన్హాశాంతి వనంలో శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపకులు రామచంద్ర మహారాజ్ 150వ జయంతి ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభిస్తారని సోమేశ్ కుమార్ తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి నుంచి లక్ష మందికి పైగా యాత్రికులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వెల్లడిరచారు. ఈ సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖల అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్ వివాదంపై... మోదీ పుతిన్ చర్చలు

న్యూఢిల్లీ డిసెంబర్ 16 (యదార్థవాది) భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో టెలిఫోన్ లో సంభాషించారు. దీనిపై ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన చేసింది. ఉక్రెయిన్ తో వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్ తో మాట్లాడారని పీఎంవో వెల్లడించింది. ఈ సమస్య పరిష్కారానికి చర్చలు, దౌత్యపరమైన ప్రక్రియలే మార్గమని భారత్ వైఖరిని పునరుద్ఘాటించారని వివరించింది. అంతేకాకుండా, భారత్-రష్యా దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలను ఇరువురు నేతలు సమీక్షించారని తెలిపింది. ఇంధనం, శక్తి, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రతా సహకారం తదితర కీలక రంగాలపైనా చర్చించినట్టు వెల్లడించింది. గత సెప్టెంబరులో ఎస్ సీవో సదస్సులో భేటీ అయిన తర్వాత మోదీ, పుతిన్ మధ్య సంభాషణ ఇదే ప్రథమం. అటు, ఈ టెలిఫోన్ సంభాషణపై రష్యా అధ్యక్ష కార్యాలయం స్పందించింది. ఉక్రెయిన్ తో వివాదంపై భారత ప్రధాని మోదీకి పుతిన్ ప్రాథమిక కారణాలు వివరించారని తెలిపింది. అంతేకాకుండా, రెండు దేశాల మధ్య అత్యున్నత స్థాయి సహకారంపై ఇరువురు నేతలు సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడించింది.

కుడుముల ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ టిపి అధినేత్రి వైయస్ షర్మిల రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుంటారని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణలో వైయస్సార్ టిపి జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పాదయాత్ర కొనసాగిస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ టిపి అధినేత్రి తెలంగాణలో చేస్తున్న పాదయాత్రకు తెలంగాణ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ధరణి పోర్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నారాయణపేట, డిసెంబర్ 16 (యదార్థవాది) : ధరణి పోర్టల్‌లో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సాయంత్రం అన్ని మండలాల తహసీల్దార్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ధరణి పోర్టల్‌లో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం 6 7 8 ఆన్లైన్ చేయాలి రిజెక్ట్ అయినా ఫామ్‌సిక్స్ ఫైలు భద్రంగా పెట్టుకోవాలని సూచించారు. గవర్నమెంట్ భూములు ఇతరుల పేరు పై నమోదు అయి ఉంటె వాటిని సరిచేసుకోవాలని కోర్టు కేసులు ఏమైనా ఉంటె వాటిని పరిశీలించలన్నారు. మీసేవ ద్వారా రైతులు ఫిర్యాదులు పెట్టుకున్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.

నేడు బడంగ్ పేట్ మున్సిపల్ క్రీడా మైదానంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు

బాలాపూర్, డిసెంబర్ 16 (యదార్థవాది) : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్లేగ్రౌండ్‌లో శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఐక్య క్రిస్మస్ వేడుకలు ప్రారంభమవుతాయని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు ఈ.ఎల్.వి సమైక్య జ్యోతి అశోక్, కార్పొరేషన్ బీ.ఆర్.ఎస్.పార్టీ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు భాలే దానియల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అంతర్జాతీయ ప్రసంగికులు బ్రదర్ శామ్యూల్ కర్మోజిలు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఈ వేడుకలలో వందమంది కళాకారులచే క్రిస్మస్ కంటాట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున ఈ జరిగే ఈ కార్యక్రమంలో దాదాపు పదివేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మహేశ్వరం మండలాలతో పాటు బడంగ్‌పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్స్, జల్ పల్లి, మున్సిపాలిటీ, సరూర్ నగర్, ఆర్మే పురం డివిజన్ల కు చెందిన ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన వలసిందిగా కోరారు.

బాలామృతంతో శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది

కార్పోరేటర్ ఇంద్రావత్ నాయక్

బాలాపూర్, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఏడు నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం ఇవ్వాలని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ సూచించారు. శుక్రవారం మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ అంగన్వాడి కేంద్రంలోగర్భిణీ స్త్రీల శ్రీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో బాగంగా జరిగిన కార్యక్రమంలో రిజిస్టర్‌లు తనిఖీ చేయడం, పిల్లల వృద్ధి కార్డులను పరిశీలించి వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏడు నెలల శిశువు నుండి 3 సంవత్సరాల బాలుని వరకు బాలామృతం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఒక పూట సంపూర్ణ భోజనము అంగన్వాడి కేంద్రంలో తీసుకోవాలని తెలిపారు. ఐదు సంవత్సరాల వరకు ఉన్న పిల్లల యొక్క ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ఎన్ ఆర్ సీ.కేంద్రానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్ఞాన కుమారి, అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి, చింతల్ కుంట కాలనీ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు, పిల్లల తల్లులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

క్యాన్సర్ అవగాహన సదస్సు

చిలకలూరిపేట, డిసెంబర్ 16 (యదార్థవాది) మురికిపూడి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్యాన్సర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామ సచివాలయం వన్ లో మహిళలకు ఉచిత చెస్టులు నిర్వహించారు. డి ఎంహెచ్ ఓ, జి శోభారాణి డి ఐ ఓ గీతాంజలి హనుమంతరావు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ రాజేష్ ప్రత్యూష సూపర్వైజర్లు నాగరాజు దిలీప్ కుమార్ సలోమి టి.శ్రీనివాస్ పి.శ్రీనివాస్ స్థానిక ఏఎన్ఎం విజయ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- **హాజరైన మాజీ ప్రధానమంత్రి దేవగౌడ మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి**
- **వేలాదిగా హాజరైన భక్తులు**
- **భారీ ఎత్తున పుష్ప, విద్యుత్ అలంకరణలు**

కర్ణాటక, డిసెంబర్ 16 (యదార్థవాది) : కర్ణాటక రాష్ట్రం రామనగరలోని జిల్లా స్టేడియం మైదానంలో శుక్రవారం రాత్రి టీటీడీ ఆధ్వర్యంలో దాత, శాసన సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి కుమార స్వామి, ఆయన సతీమణి, స్థానిక శాసన సభ్యురాలు అనిత కుమార స్వామి దంపతులు నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్ళు మిరిమిట్లు గొలిపేలా శోభాయమానంగా నిర్మించిన కళ్యాణ వేదిక, భారీ ఎత్తున ఏర్పాటు చేసిన పుష్ప విద్యుత్ అలంకరణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని చూసి తరించారు. వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కళ్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. అర్చకుల వేదమంత్రోచ్చారణలుమంగళ వాయిద్యాల నడుమ విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మధుపర్క సమర్పణ, మహాసంకల్పం, మంగళ సూత్రధారణ ఘట్టాలతో శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కళ్యాణం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా కళ్యాణం లోని ఆయా ఘట్టాలకు అనుగుణంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను వీనులవిందుగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో సదా భార్గవి పర్యవేక్షణలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కృష్ణ శేషాచల దీక్షితులు,అర్చక బృందం నిర్వహించిన శ్రీనివాస కల్యాణ కార్యక్రమంలో నిఖిల్ కుమార స్వామి గౌడ దంపతులు, ఎస్వి బిసి సిఈవో షణ్ముఖ్ కుమార్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, హెచ్ డి పిపి ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, విజివో గిరిధర్, కల్యాణం ప్రాజెక్టు ఎఈవో శ్రీరాములు,డిప్యూటీ ఈ ఈ లు సర్వేష్, మనోహర్ తో పాటు వేలాది మంది భక్తులు, రామనగర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన రేగ

మణుగూరు, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఢిల్లీలో బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మరో ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర రాజకీయాలలో బలమైన పార్టీగా ఇప్పటికే తనదైన ముద్ర వేసిన బి.ఆర్.యస్ రాబోయే రోజులలో చరిత్రను తిరగరాస్తుందని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధానాలు బి.ఆర్.యస్ వేదికగా దేశం మొత్తానికి పరిచయం అవుతున్నాయన్నారు, దేశంలో రాబోయే రోజులలో గుణాత్మక మార్పుకు బి.ఆర్.యస్ పార్టీ నాంది పలుకుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ దేశంలో మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారని, ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లమాత్మక పంథాను అనుసరించారో అలాగే దేశ రాజకీయాల కోసం నూతన రాజకీయ వరవడిని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బిజెపి కాంగ్రెస్ కు పూర్తిస్థాయిలో మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయని, దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ పార్టీలతో బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ తో ఇప్పటికే చర్చలు జరిపారని అనేకమంది హేమా హేమీ నేతలు సీఎం కేసీఆర్ ఆలోచనతో ఏకీభవించారని కలిసి వచ్చేందుకు ఆసక్తి చెబుతున్నారని దేశంలో రాబోయే రోజుల్లో గురుణాత్మక మార్పుకు బి.ఆర్.యస్ పార్టీ నాంది పలుకుతుంది అన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆరోగ్య శిక్షణ అధికారిణి డా.వై.పవిత్ర

వికారాబాద్, డిసెంబర్ 16 (యదార్థవాది) : వికారాబాద్ పట్టణ కేంద్రంలోని పాత జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అధ్యక్షతన, ఆరోగ్య శిక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర మాట్లాడుతూ, ఆయుష్మాన్ భారత్ లో భాగంగా పల్లె దవా ఖానాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా, వారు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నోటికి వచ్చే అనారోగ్య సమస్యలపై, కంటి సమస్యలపై, చెవి ముక్కు సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అనుసరించి రెండు రోజులు శిక్షణా ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అనుసరించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒకవేళ అనారోగ్య సమస్యలు ఏర్పడితే ప్రాథమిక దశలోనే పల్లె దవాఖానాలలో వైద్య సేవలు అందే విధంగా చూడాలన్నారు. పల్లె దవఖానాలలో వ్యాధి నయం కాకుంటే అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తారని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి సకాలంలో నయం కాకపోతే రోగులకు జిల్లా ఆసుపత్రులకు తరలించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రతి ఒకరు కృషి చేయాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే ఆరోగ్య సిబ్బంది లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శిక్షణ ఇచ్చిన వారిలో పి హెచ్ ఎన్ ఎలి జబెత్, అరుణ, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షకులు అమృత ఉన్నారు.

ప్రజలకు రక్షణ భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యం

ఏసీపీ సారంగపాణి

ధర్మారం, డిసెంబర్ 16 (యదార్థవాది) : రామగుండం పోలీస్ కమిషనరేట్,పెద్దపల్లి జిల్లా ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతూర్తి గ్రామంలో పెద్దపల్లి డిసిపి రూపేష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసిపి సారంగపాణి గారి ఆధ్వర్యంలో సీఐ ప్రదీప్ కుమార్, ధర్మారం ఎస్ఐ శ్రీనివాస్,ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది మొత్తం 50 మందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని 20వాహనాలను సీజ్ చేసి చలాన్ వేశారు. కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమంలో భాగంగా దొంగతుర్తి గ్రామంలో ఏసీపీ గ్రామస్థులతో, యువతియువకులతో సమావేశమయ్యారు. ఏసీపీ మాట్లాడుతూ... ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడమే పోలీసులు ధ్యేయమన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, ఓటీపీ వివరాలను చెప్పవద్దన్నారు. గ్రామాల్లో అనుమా నాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్తవారు వస్తే ఆశ్రయం ఇవ్వవద్దన్నారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ చేయడం, సేవించడం వంటివి చేయకూడదని గతంలో గంజాయి రవాణా, అమ్మిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితంనాశనం చేసుకోవద్దన్నారు. ఉద్యోగాలు సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలని, చట్ట వ్యతిరేకమైన పనులు చేసి కేసులు నమోదు బనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అనిసూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలిఅన్నారు. వాహనాలసంబంధించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదని, ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రెన్యువల్ చేపించుకోవాలని సూచించారు. వాహనాల నెంబర్ ప్లేట్లు కూడా నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. దొంగతుర్తి గ్రామ ప్రజలు వారికి సంబంధించిన వాహనాల అన్నిపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్స్ కలిగి ఉంటామని పోలీసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ధర్మారం ఎస్సై శ్రీనివాస్, అశ్విని, జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ, పెద్దపెల్లి ఎస్ఐ రాజేష్, బసంత్ నగర్ ఎస్సై శ్రీనివాస్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా, డిసెంబర్ 16 (యదార్థవాది) : హుజూర్ నగర్ నియోజకవర్గంలో శుక్రవారం శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామనికి చెందిన దొంగరి వున్నారావు కుమారుడు వివాహానికి హాజరయ్యారు. హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని గడ్డి రెడ్డి అనసూయ ఫంక్షన్ హాల్‌లో వేపల సింగారం గ్రామానికి చెందిన సారెడ్డి జగన్మోహన్ రెడ్డి కుమార్తె వివాహానికి, కౌండిన్య ఫంక్షన్ హాల్ లో పట్టణ కేంద్రానికి చెందిన పల్లపు రామకృష్ణ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా కాటబోయిన

మణుగూరు, డిసెంబర్ 16 (యదార్థవాది) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా కాటబోయిన నాగేశ్వరావు నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాటబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా నియమించిన వీరయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలను కలుపుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి సహకరిస్తానని అన్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బాధ్యతలు రావడానికి సహకరించిన టీపీసీసీ సభ్యులు టిపిసిసి సభ్యులు నియోజకవర్గ నాయకులు మహిళా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతలు అప్ప చెప్పినందుకు పార్టీకి చెడ్డ పేరు రాకుండా నిబద్ధత తో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు పెరినాకి నవీన్, చీమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

సివిల్ సప్లై హమాలీల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి

మణుగూరుం, డిసెంబర్ 16 (యదార్థవాది) సివిల్ సప్లై హమాలీల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి. డిమాండ్ చేశారు. శుక్రవారం అశ్వాపురంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు వేతనాలు పెంచాలని ఈ సంవత్సరం ఆగస్టులో ఒప్పందం జరిగినప్పటికీ, అది 2022 జనవరి నుండి అమలు కావలసి ఉన్నప్పటికీ నేటికీ అమలు చేయకపోవడం దారుణం అన్నారు. అనేకసార్లు సివిల్ సప్లై కమిషనర్ ని కలిసి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందిఅన్నారు.బకాయిలు, కొత్త వేతనం అమలుకు సంబంధించిన జీవోను నేటికీ విడుదల చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయము అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు కాంట్రాక్ట్ బెట్సోర్సింగ్ కార్మికులకు, పిఆర్సి ప్రకారము 30% ఫిట్మెంట్ అమలు చేసింది.కానీ రోజు శ్రమ చేసే హమాలీ, మూట మొసి గ్రామ, గ్రామాలకు ఆహార ధాన్యాలను సప్లై చేస్తున్న ఈ శ్రమజీవులకు పెంచాల్సిన వేతనాలను ఎందుకు పెంచడం లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేసి పాత బకాయిలతో సహా కొత్త వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బాల్య మిత్రుని కుమారుడి వివాహ వేడుకలలో షేక్ సైదా

సూర్యాపేట జిల్లా, డిసెంబర్ 16 (యదార్థవాది) : హుజూర్ నగర్ పట్టణంలో సుతారి మేస్త్రి పల్లపు రామకృష్ణ కుమారుడితో బుచ్చయ్య మేస్త్రి కుమార్తెకు శుక్రవారం కౌటిన్య ఫంక్షన్ హాల్ లో వివాహం జరిగింది. తన బాల్య మిత్రుని కుమారుని వివాహ వేడుకలలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా సంఘం గౌరవ అధ్యక్షుడు బంకా శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు మన్యం సైదులు కోశాధికారి ఏలీయా మేస్త్రి సహాయ కార్యదర్శి అయితగాని నర్సిరావు పిట్టల రమేష్ పెయింటర్ నాయుడు, నాగుల్ మీరా ఉపతల గోవింద్ లతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కోరుకొండ, డిసెంబర్ 16 (యుదార్థవాది) : రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గరగలం పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన ఇదేం ఖర్మ రా మన రాష్ట్రానికి అనే కార్యక్రమం శు క్రవారం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ జగన్ పరిపాలనలో ప్రతి ఒక్కరికి మనశ్శాంతి కరువైందని అనేక సమస్యలకు గురవుతున్నారని ప్రతి ఒక్కరు ఇదేం ఖర్మ రా-ఈ జగన్ పాలనలో అని బాధపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వంలో చారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం క్లస్టర్-4.లో జరిగింది. తనకాల నాగేశ్వరావు, అడపా వీరబాబు, బొడ్డెపు పాలెం సర్పంచ్ కురుమెళ్ళ బుజ్జి, మాజీ సర్పంచ్ రేయిలేసు లక్ష్మి, మింగి లక్ష్మీనారాయణ, పుప్పాల వెంకటరత్నం రాయుడు వెంకటరామారావు పెద్దాడ శ్రీను బండారు సన్యాసిరావు కాండ్రపు రమేష్ యార్లగడ్డ ఆనంద్ జవాదుల శేఖర్ తోటకూర నాగేశ్వరరావు సత్యనారాయణ కోటిపల్లి మల్లేశ్వరరావు ఉల్లి మణి చిట్టిబ్రోలు సర్దారాజు బుద్ధా బాబూజీ రొంగల శ్రీను శివ యాళ్ల వెంకటరత్నం కొయ్యా శామ్యూల్ మండపాక వెంకటరాజు గండి విజయకుమార్ దాసరి వెంకటరాజు పీతా సుబ్రమణ్యం కట్టా సత్తిబాబు కొండేటి ధర్మరాజు యడబల్లి సూరపక్రం వెంకటరత్నం సంగీత భద్రి మల్లేపల్లి గోపి తెలగంశెట్టి శ్రీను పరసా శ్రీను షేక్ మీరా షరీఫ్ రాజు, దారా రాంబాబు తదితర ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

పార్వతీపురం, డిసెంబర్ 16 (యుదార్థవాది) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం బల్లి మొగ వలస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల కొండ ప్రాంత గ్రామాలకు రహదారులు వైద్య సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మెగా వైద్య శిబిరం నిర్వహించిన రోజునే గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తి కావడం చాలా ఆనందదాయకమన్నారు. గుత్తేసు గ్రామానికి రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్టోట వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి కుటుంబ వైద్య విధానాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల్లో ఆరోగ్యకర పరిస్థితులు కల్పించడంకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇటువంటి మెగా వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

ట్రాఫిక్ సిఐ సుధీర్ కృష్ణ

మల్కాజిగిరి, డిసెంబర్ 16 (యుదార్థవాది) : ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ సుధీర్ కృష్ణ అన్నారు. శుక్రవారం ఓల్డ్ ఏఎస్ కౌరస్తాలో గల నిధి టీఏఎస్ పోరుగు రోడ్డు పైనే పార్కింగ్ ఉంచడంతో ట్రాఫిక్ సిఐ పది వాహనాలకు పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు పార్కింగ్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల చర్యవేక్షణ నిరంతరం ఉంటుందని చెప్పారు. రోడ్డు దిన్నపి కావడం, వాహనాల సంఖ్య పెరగడంతో కొంత ఇబ్బంది ఎదురవుతోందన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

తరుణ్ గౌడ్ కి గవర్నర్ చేతులమీదుగా సత్కారం

మేడ్చల్, డిసెంబర్ 16 (యుదార్థవాది) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన పొన్నం తరుణ్ గౌడ్ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, కరోనా సమయంలో మూడు సంవత్సరాలు ప్రజలకు సేవలో భాగంగా మందులు, కిరాణా పప్పులు, బియ్యం, బట్టలు, అనేక రూపాల్లో సాయం అందించారు. తరుణ్ సేవలు గుర్తించి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అవార్డు బహూకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను ఆదుకున్న మహా గొప్ప వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు గుర్తుంచుకుంటాయని అన్నారు. తరుణ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజల కోసం తనశక్తి ఉన్నంతవరకు అనేక కార్యక్రమాలు చేస్తానని నా సేవల్ని ప్రతి పేద ప్రజలకు ఎలాంటి ఆపద సమయంలో నైనా అదుకుంటానని అన్నారు. తన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి ధన్యవాదాలు తెలిపారు.

మండవంలో తానసన్నద్ధులు త్యోతల చంటిబాబు అధ్వర్యంలో రాష్ట్ర స్థిర్ డెవలప్మెంట్ అండ్ ట్రేడింగ్ వారి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.13 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి సుమారు 1357 అభ్యర్థులను ఉద్యోగానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రమారామ్ మాట్లాడుతూ 10వ తరగతి అర్హత నుండి డిగ్రీవరకు వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ జాబ్ మేళాను నిర్వహిస్తోందని నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు డిగ్రీ సర్టిఫికెట్ పొందడంతో పాటు సాసుకూల దృక్పథాన్ని, అలవాటు చేసుకోవాలని, తమలో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, నిరంతరం జ్ఞానాన్ని పెంచుకోవాలని, జనరల్ నాలెడ్జ్ను, కరంట్ అఫైర్స్ మీద పట్టు సాధిస్తే చక్కటి ఉద్యోగం పొందవచ్చు అన్నారు, చిన్న ఉద్యోగం అని చూడకుండా అవకాశం వచ్చిన దానిలో జాయిన్ అయ్యి అనుభవం సంపాదిస్తే మరొక చక్కటి ఉద్యోగం పొందవచ్చు అన్నారు, జగ్గంపేట ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంతో పాటు ప్రక్క నియోజకవర్గం వారు కూడా జాబ్ మేళాలో పాల్గొన్నారన్నారు, ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మండల అధికారి హరికృష్ణ గారు, మండల కో ఆప్షన్ మెంబర్ జాన్ వెస్లీ, ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, వార్డు మెంబర్ బట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోలీసు నియామకాలలో..

వయసు సడలింపు ఇవ్వాలి

గోకవరం, డిసెంబర్ 16 (యుదార్థవాది) : పోలీసు ఉద్యోగాల్లో నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్ లో చాలా మంది నిరుద్యోగులు వయసు సడలింపులో లేక ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ జెడ్పిటీసి సభ్యులు పాలారి బోసు బాబు అన్నారు. ఒకవ్యక్తి సుమారు ఐదు సంవత్సరాలుగా ఎస్ ఐ, కానిస్టిబుల్ ఉద్యోగాలకు సోచుకోలేక పోవడం,రాక రాక వచ్చిన అవకాశం కొల్పుతున్నామని నిరుద్యోగులు మనోవేదన చెందుతున్నారన్నారు. పోలీస్ ఉద్యోగాల్లో వయసు సడలింపు ఇవ్వాలని సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నా ఇప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. కనీసం ఒక సంవత్సరం అయిన వయసు సడలింపు ఇస్తే చాలా మందికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒకటి లేదా రెండు సంవత్సరాలు అయిన వయసు సడలింపు అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, రాష్ట్ర పోలీసు నియామకాల చైర్మన్ మనీష్ కుమార్ సిన్హా రాష్ట్ర డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి, హోమ్ మంత్రి తానేటి వనిత తదితరులకు విన్నవించుకుంటున్నట్లు బోసు తెలిపారు. నిరుద్యోగులైనవాళ్ళ ఆశయాలను నిరుగార్చ కుండా రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశంగా రెండు సంవత్సరాలు అయిన పెంచాలని. దీనివిని పట్టు కొమ్మలైన నిరుద్యోగ యువకులకు అవకాశాలు కల్పించాలని బోసు బాబు కోరారు.

జగనన్న కాలనీలకు విద్యుత్ సదుపాయం కల్పించాలి

విజయవనగరం, డిసెంబర్ 16 (యుదార్థవాది) : జిల్లాలో అన్ని జగనన్న కాలనీలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కాలనీలో విద్యుత్ సదుపాయం ఉండాలని, ఇక్కడ కనెక్షన్లు ఉండాలి ఆయన స్పష్టం చేశారు. కాలనీలో అన్ని సదుపాయాలు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్నాయని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.70లక్షలు చొప్పున విడుదల చేసినప్పటికీ, పనుల జాప్యం పట్ల అధికారులను ప్రశ్నించారు. ప్రాధాన్యత క్రమంలో పనులు వేగవంతంగా చేయాలని, స్థానికంగా జాప్యం జరిగిన కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. పాలిపెంట మండలంలో ప్రారాన్యతలో భాగంగా తీసుకున్న కాలనీల్లో ఐదు రోజులలో కనెక్షన్లు ఇవ్వాలని ఆయన తెలిపారు. మిగిలిన కాలనీలకు పది రోజుల్లో కనెక్షన్లు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. పీఎం ఆవాస్ యోజన మే నెలలో గ్రామీణులో 1680 గృహాలు ఐదు రోజుల్లో మంజూరు చేయాలని ఆయన సూచించారు.

అడ్డగూడూరులో మెగా రక్తదాన శిబిరం

అడ్డగూడూర్, డిసెంబర్ 16 (యుదార్థవాది) : అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దా.గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రం లో మండల టీఆర్ఎస్ పార్టీ, టీఆర్ఎస్వి, టీఆర్ఎస్ వై ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది అభిమానులు, కార్యకర్తలు రక్త దానం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్ముడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనం అంజయ్య, జడ్పీటీసి శ్రీరాములు తోట్ట అయోధ్య, పొన్నాల వెంకటేశ్వర్లు ఏఎంసిసి సైర్మన్ మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్‌లు మాట్లాడుతూ అడ్డగుదూర్ మండలాన్ని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తా అని నిత్యం ప్రజల సంక్షేమం కోసం పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే కిశోర్ కుమార్ మెయ్యోండ్లు వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెవుగోని సత్యం గౌడ్,మండల కో ఆప్షన్ మెంబర్ మదాసు అంతొని ,మాజీ ఎంపీటీసీ పూలపల్లి జానర్ధన్ రెడ్డి మండల యువజన విభాగం అధ్యక్షుడు లింగాల అశోక్ మేకల జగన్,బాలెంల బాబు మహేజన్, మండల టీసీ సెల్ అధ్యక్షులు సైదులు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కుల యాదగిరి, ఉప సర్పంచ్ రణధీర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నాగులవల్లి దేవగిరి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలెంల విద్యా సాగర్,గూడెపు వరమేష్, బాలెంల అరవింద్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చయ్యావుల రమేష్ టీ ఆర్ ఎస్ వి అధ్యక్షులు, గూడెపు నరేష్ పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు అఖిల్, లక్ష్మణాచారి,ప్రవీణ్,మండల నాయకులు భాస్కర్ రెడ్డి, అయోధ్య,నరిరెడ్డి, బాలరాజు, పురుషోత్తం,పర్వరాములు, జనార్ధన్, కిరణ్, నరేందర్, నరేష్, ప్రవీణ్ అన్ని గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో మురుగు సమస్య

- పట్టించుకుని కార్పొరేటర్, అధికారులు
- గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ సమద్

అంబర్ పేట్, డిసెంబర్ 16 (యుదార్థవాది) : అంబర్ పేట్ మున్సిపల్ కాలనీలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో సమస్యలు రోగులను, అక్కడ పని చేసే సిబ్బందిని పట్టిపీడిస్తున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ సమద్ ఆరోపించారు. ప్రసూతి ఆస్పత్రిలో ఇన్వేజ్ సమస్య తీవ్రమవడంతో ఆసుపత్రి వర్గాలు శుక్రవారం ఆయనకు సమాచారం అందించాయి. దీంతో ఆయన వెంటనే అక్కడికి చేరుకుని మురుగు సమస్యపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. జలమండలి సిబ్బంది అక్కడికి చేరుకొని ఇన్వేజ్ మురుగు సమస్యకు మరమ్మతులు చేయడానికి ఉపక్రమించగా, ఆసుపత్రి చుట్టూ పెరిగిన చెట్లుపాదలు అడ్డంకిగా నిలిచాయి. దీంతో చేసేది లేక సిబ్బంది అక్కడి నుండి వెను తిరిగారు. ఈ సందర్భంగా షేక్ సమద్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆసుపత్రిలో తీవ్రమైన డ్రైనేజీ సమస్యతో రోగులు అక్కడ పని చేస్తున్న సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి చుట్టూ చెట్లు పొదలు పెరిగి, చెత్తాచెదారం నిండిపోయి దుర్గంధంతో అక్కడ ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ విషయంలో స్థానిక కార్పొరేటర్, జెహెచ్ఎంసి, జలమండలి ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని షేక్ సమద్ డిమాండ్ చేశారు.



పాలకొండ, డిసెంబర్ 16 (యుదార్థవాది) : పాలకొండలో పలిసన (ర కనకమహాలక్ష్మి అమ్మవారిని దివిజపిఎమ్మెల్సీ మాధవ్ దర్శించుకున్నారు. వేద పండితులు ఎం ఎల్ ని మాధవ్ కు ఘనంగా స్వాగతం పలికి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదలను ఎమ్మెల్సీ మాధవకు అలయ అధికారులు అందజేశారు, ఈ సందర్భంగా ఎం.ఎల్.సి.మాధవ్ మాట్లాడుతూ విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర ఆంధ్రప్రదేశ్ ప్రజల పై కనక మహాలక్ష్మి అమ్మవారు కల్పువల్లిగా ఉన్నారని, ప్రజలను కష్టాలనుండి, సమస్యలనుండి కాపాడడమే కాకుండా అనేక విపత్తుల నుంచి రక్షిస్తుందని అన్నారు, ఈ ప్రాంతం లో సిరులు, వనరులు పుష్కలంగా అభివృద్ధి చెందడానికి అమ్మ కల్పువల్లి దయ, కటాక్షం కారణమన్నారు. ఈ ప్రాంత ప్రజల పై అమ్మవారి దీవనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

నేటితో ముగియనున్నబి సి కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల పదవులు.!

అమరావతి, డిసెంబర్ 16 (యుదార్థవాది) : వైసిపి సర్కారు గత రెండేళ్ల కిత్రం 2020 డిసెంబర్ 17న బి.సిలకు 56 కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 56గురు వైర్మన్లు, 672 మంది డైరెక్టర్లను నియమించింది. వారికి విజయవాడ గొల్లపూడి వద్ద కార్యాలయం ఏర్పాటు చేశారు. నేటితో వారి పదవి కాలం పూర్తి కావడంతో రానున్న2023 సంవత్సరానికి జనవరి లేక ఫిబ్రవరి నెలలో నూతన వైర్మన్లు, డైరెక్టర్లు ను నియమించేందుకు ఏపి ప్రభుత్వం ఇప్పటి నుండే కసరత్తు మొదలు పెట్టిందని పార్టీ కార్యాలయం నుండి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటన విడుదల చేశారు. వైర్మన్ల దగ్గర నుండి డైరెక్టర్ల వరకు అన్ని పదవులు కొత్త వారికే ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు.

ఎడెల్లికి నివాళులు అర్పించిన నేతలు

దేవరుప్పుల, డిసెంబర్ 16 (యుదార్థవాది) : దేవరుప్పుల మండలం, ధర్మపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ఎడెల్లి యాకయ్య (42) మృతి చెందారు. ఆ క్రమాల భారత నాయకులు పల్లె సుందర్ రామ్ రెడ్డి యాకయ్య భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ఐన్ పల్లేవ్ మండల ప్రధాన కార్యదర్శి లింత రవి, ఏఎంసి వైస్ సైర్మన్ ఇనంతోజు కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ జజ్జారి అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, వంగాల యాకయ్య, వంగాల చిరంజీవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ రథయాత్ర కమిటీ సమావేశం

దేవరుప్పుల, డిసెంబర్ 16 (యుదార్థవాది) : దేవరుప్పుల మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ రథయాత్ర నిర్వహన కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి రాథోడ్ మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ యాత్ర మన పాలకుర్తి లో ప్రారంభమైంది, అనంతరం దేవరుప్పుల కొడకండ్ల మండలాలు సేవాలాల్ మహారాజ్ మందిర వరకు యాత్ర ముగించుకొని పాలకుర్తి నియోజకవర్గంలో సేవాలాల్ మహారాజ్ మందిరం నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి రాంసింగ్ నాయక్, కమిటీ యూత్ ఉపాధ్యక్షులు గుగులోత్ పవన్,మండల యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్, ఎస్టిసెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి సైదులే పవర్, కమిటీ సభ్యులు కుంసోత్ బిచ్చా, గుగులోత్ చిన్న, లకావత్ లాలు, సర్పంచ్ లు బానోత్ గేమా, బానోత్ రాజన్న, లకావత్ నెహ్రూ, బానోత్ బాలు, గ్రామ పార్టీ అధ్యక్షులు జరుపుల బాలు, వంకుదోత్ దేవ,భూమ్యా రవి, బానోత్ సంతోష్, లకావత్ హచ్చు, లకావత్ కిషన్,చిన్న, ఉపసర్పంచ్ భూమ్యా శ్రీను,వార్డు మెంబెర్ గుగులోత్ మోహన్, ధర్మింగ్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

అరకు వ్యాలీ, డిసెంబర్ 16 (యుదార్థవాది) : సైబర్ నేరాలు పెరుగుతున్నందున టీనేజ్ అమ్మాయిలు ఫోన్లు, ఇంటర్నెట్, ఫేస్ బుక్ వంటివి వాడటంలో జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల పరిధి పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫిర్యాదు చేయాలని అరకు సీఐ జేటీ.బాబు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ కంట్రోల్ రూమ్ ఆధ్వర్యంలో అరకులో ఈ గిరిజన మ్యూజియం వద్ద బూర్జిస్ అమ్మాయిలకు సైబర్ నేరాల, యాప్ పై దిశా యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.సీఐ జేటీ.బాబు మాట్లాడుతూ మహిళలందరూ దిశా యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆనుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట డిసెంబర్ 16 (యదార్థవాది) నారాయణపేట జిల్లాలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రం లోని పంద పడకల దవఖానను ఆకస్మికంగా తనిఖి చేశారు. తనిఖి సందర్భంగా జిల్లా కలెక్టర్ రోగులకు అందిస్తున్న వైద్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోజు వారి ఓపి ల వివరాలను వారికీ డాక్టర్ లు రాసి ఇచ్చే మందుల వివరాలను వారికీ రక్త పరీక్షలు ఎక్కడ నిర్వహించడం జరుగుతోందనే విషయాన్నీ పరిశీలించారు. హాస్పిటల్ లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టి కి తీసుకొని రావాలని డాక్టర్ లను ఆదేశించారు. నేటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మిషన్ భగీరథ ద్వార హాస్పిటల్ కు నీటిని అందిస్తున్నారన్నారు. వైద్య సేవలకు ఇంకా డాక్టర్లు అవసరమని జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ను కోరారు. పీడియాట్రిషన్ డాక్టర్ ల వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని పేషంట్ లను వైద్యులు అందించే సేవలపై అడిగి తెలుసుకున్నారు. వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు జిల్లా కలెక్టర్ సూచించారు. తనిఖిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంజీత్, డాక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కర్నూలు డిసెంబర్ 16 (యదార్థవాది) జిల్లా అవుట్డోర్ స్టేడియంలో 13వ తేదీన జరిగిన ఎస్.జి.ఎఫ్. జిల్లా జట్ల ఎంపికలలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడానై పుణ్యంతో జిల్లా జట్లకు ఎంపికైనట్లు ది క్రేడో స్కూల్ ప్రిన్సిపల్ టి.శ్రావ్య లక్ష్మీ తెలిపారు. జనవరి నెలలో తూర్పుగోదావరి జిల్లాలో జరగబోయే 14 ఏళ్ల లోపు సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొనె కర్నూలు జిల్లా జట్టు లో కీర్తన, భరత్ లో ఎంపికవ్వగా జనవరి చివరి వారంలో కర్నూలు జిల్లాలో నిర్వహించే 17 ఏళ్ల లోపు షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనె కర్నూలు జిల్లా జట్టులో రుద్రాక్ష , ప్రియదర్శిని లు ఎంపికైనట్లు క్రేడో పాఠశాల ప్రిన్సిపల్ టి.శ్రావ్య లక్ష్మీ తెలిపారు. నిత్య సాధనతో మంచి ఫలితాలు పొందవచ్చునని, జీవితంలో చదువుతోపాటు క్రీడలు ఒక భాగం కావాలని టి. శ్రావ్య లక్ష్మీ క్రీడాకారులను అభినందించారు.

క్రిస్మస్ కానుకలు అందజేసిన మాగంటి

జూబ్లీ హిల్స్ డిసెంబర్16 (యదార్థవాది) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ కులమతాలకు అతీతంగా ప్రతి పండుగకు కానుకలు అందజేస్తున్నారని వివరించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ కుటుంబ సభ్యులకు కానుకలను అందచేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి సర్పింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్లకు గుర్తింపు కార్డులు

పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

హబ్సిగూడ డిసెంబర్ 16 (యదార్థవాది): హబ్సిగూడ ఎన్ జి ఆర్ ఐ మెట్రో స్టేషన్ ఆటో స్టాండ్ డ్రైవర్లకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బి.ఆర్.ఎస్.కె.వి ఆటో మోటార్ రవాణా రంగం రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను డ్రైవర్లకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఐదు లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రతి ఒక్క ఆటో మోటార్ రవాణా రంగ కార్మికులు వినియోగించుకోవాలని తెలియని వారికి తెలిసేలా విస్తృతంగా ఈ ప్రమాద బీమా గురించి తెలియజేయాలని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పండు నాయక్, స్కూల్ వ్యాన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శాతం రమేష్ ,ఎస్ జి ఆర్ ఐ స్టాండ్ అధ్యక్షులు కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు సాంబ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్, మత్స్యగిరి రామ్ కోటి ప్రత్య నాయక్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జక్కులకు మంచికంటి నివాళులు

గుర్రంపోడ్ డిసెంబర్ 16 (యదార్థవాది) గుర్రంపోడు మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన జక్కుల రమేష్ శుక్రవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు కొత్తగూడెం గ్రామానికి వెళ్లి జక్కుల రమేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,వైస్ ఎంపీపీ వజ్ఞ రామేశ్వరీ ధనుంజయ,మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య,రైతు సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల కుర్మాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. తీర్థప్రసాదాలు సేకరించి స్వామివారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి, వారి వివరణ తీసుకున్నారు. కొమురవెల్లి లోని బస్టాండ్ ను సందర్శించి అక్కడ పనిచేస్తున్న వారికి పలు సూచనలు సలహాలు సూచించారు. ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి ఎంపీడీపో కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. జడ్పిటిసి సిద్దప్ప, రాం సాగర్ గ్రామ సర్పంచ్ తాదూరి రవీందర్, గౌరయ పళ్లి గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, సూపర్ డెంట్ రాంప్రసాద్, తలారి కిషన్, కిష్టయ్య, సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ఆలయ అర్చకులు, ప్రజలు, మండలంలోని గ్రామాలలో బస్ సౌకర్యాల కోరత గురించి మండల కేంద్రమైన కొమురవెల్లికి నూతన బస్ లు అదనపు బస్ సర్వీస్ ట్రిప్పుల సౌకర్యం గురించి ఆయనకు వివరించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ప్రైవేట్ వాహనాలను ఆశించవద్దని వారన్నారు. ప్రతి ఒక్కరు సహకరిస్తేనే ఆర్టీసీని అభివృద్ధిలో నడిపించుటకు సాధ్యపడుతుందని వారన్నారు. మర్రిముచ్చల గౌరాయపల్లి, కొమురవెల్లి, రాం సాగర్, గ్రామలకు అదనపు బస్ సర్వీస్ ట్రిప్పుల సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సర్పంచ్ కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి. కార్యక్రమంలోసిద్దిపేట డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ పి. అంజమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, బాలకిషన్, శ్రీనివాస్, జడ్పిటిసి సిలువేరు సిద్దప్ప, రాం సాగర్ గ్రామ సర్పంచ్ తాదూరి రవీందర్, గౌరాయపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, తలారి కిషన్, కిష్టయ్య, సూపర్ డెంట్ రాంప్రసాద్, రాం సాగర్ గ్రామ ప్రజలు తిప్పారం కనకయ్య, తాదూరి మల్లేశం, పాకనాటి కొండల్, నీల బిక్షపతి, నీల మహేందర్, వివిధ గ్రామాల్లో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ సమగ్రాభివృద్ధికి భారీగా నిధులు

రూ.2.40 కోట్లతో కొనసాగుతున్న రోడ్డు పనులు

ఉప్పల్, డిసెంబర్ 16 (యదార్థవాది) ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారు. ఒకవైపు భారీగా నిధులను రాపడుతూ మరోవైపు కాలనీలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇప్పటికే రూ.2.40 కోట్ల సీఆర్ఎంపీ నిధులతో న్యూ శాంతినగర్ హనుమాన్ ఆలయం నుండి సరస్వతి కాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.సాయిబాబా కాలనీలో రూ.59.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ,కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఇప్పటికే కాలనీలో 18 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి దేవి రెడ్డి రత్నం సత్తి రెడ్డి రమాకాంత్ రెడ్డి బిక్షపతి సురేష్ చంద్ర రెడ్డి రమణ రెడ్డి సుబ్బా రెడ్డి నిధనకవి శేఖర్ శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మ రెడ్డి రాజు శ్యామ్ బాబు ఆంజనేయులు ,నరేష్ చింటూ ప్రమోద సువర్ణ ,ప్రేమలత,కోమల ,మల్లేష్ ,సత్యనారాయణ జంగ రెడ్డి ,రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి చింతల నరసింహా రెడ్డి స్వీట్ హౌస్ రాజు నయాబ్ వెంకట్రావు, గుర్రాల వెంకటేశ్వర్రెడ్డి, వేముల వెంకటరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ , గోరిగే బలేష్, అంజయ్య సల్ల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్,డిసెంబర్ 16 (యదార్థవాది) ప్రజా అవసరాలకు అనుకూలంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని,సాంకేతిక వ్యవస్థ రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవశ్యకత అంశమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు శ్రీకృష్ణదేవరాయ కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహారెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మున్సిపల్ చైర్మన్ పొందురంగ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కంప్యూటర్ సెట్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.బీరంగూడ మంజీరా నగర్ కాలనీలో వడ్డెర సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.శ్రీ కృష్ణ బృందావన్ కాలనీలో దేవాలయ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.దాతలు కాలనీ సంక్షేమ సంఘాల సహాయ సహకారాలతో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ సర్సింహా గౌడ్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

తరంగణి మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చెరు డిసెంబర్16 (యదార్థవాది) రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యారంగంలో మెలుకువలు నేర్పిస్తున్నాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ మరియు అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయుల కోసం పటాన్చెరు పట్టణంలోని అంగన్వాడి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య తరంగణి టీచర్స్ మీలాలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన నృత్య రూపకాలు, కథలు చెప్పడం,అక్షరాస్యత కృత్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ శిశు విద్యార్థులకు ప్రాథమిక విద్యను అందించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సేవలు అందించడంలో అంగన్వాడీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం తరంగిణి కార్యక్రమం పేరుతో అంగన్వాడి ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం మేలుకోవాలని నేర్పించడంలో అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ అధికారి పద్మావతి,సిడిపిఓ చంద్రకళ,పార్టీ గ్రామ సర్పంచ్ మున్నారు లక్ష్మయ్య,రుద్రారం ఎంపీటీసీ రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు

ఇల్లందు డిసెంబర్ 16 (యదార్థవాది) సింగరేణి ఇల్లందు ఏరియాలో జియం.ఎం.షాలెంరాజు ఆదేశానుసారం సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏరియాలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జియం కార్యాలయం నందు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ ఆటల పోటీలలో భాగంగా మహిళలు బాల్ ఇన్ బాస్కెట్,షార్ట్ పుట్,క్విజ్,తో బాల్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23 నిర్వహించే సింగరేణి దినోత్సవం వేడుకలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.టి (పర్సనల్) సాయి స్వరూప్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ బి.కోట సాంబయ్య,కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఏ.కిషోర్,స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 17వ తేది ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎస్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. విశాల్ మార్కెట్, గణేష్ నగర్, మధుర నగర్, పిఎస్ కాలనీ, శ్రీనివాసపురం, వెంకట్ రెడ్డి నగర్, వాసవి నగర్, కామాక్షి పురం, రామ్ శంకర్ నగర్, ఆర్టీసీ కాలనీ, ఎండోమెంట్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ రాములు విజ్ఞప్తి చేశారు.

టిఆర్ టి క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరం

నల్లకుంట డిసెంబర్ 16 (యదార్థవాది) ఇండో ఇజ్రాయెల్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ వారి సౌజన్యంతో అసోసియేషన్ జాతీయ చైర్మన్ అదంరాజ్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ లోని టిఆర్ టీ క్వార్టర్స్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇండో ఇజ్రాయెల్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్, అదంరాజ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ అమృత , ఇండో ఇజ్రాయెల్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ సంస్థ సభ్యులు, టిఆర్ఎస్, బిజెపి నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉర్స్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం

చిలుకా నగర్ డిసెంబర్ 16 (యదార్థవాది) చిలుకా నగర్ డివిజన్ బొడ్రాయి సమీపంలో గల దర్గా అర్జత్ జిందా షా మదర్ , హజ్రత్ సయ్యద్ బదువుద్దీన్ కుత్బుల్ మదర్ మసీదులో 43వ ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చిలుకా నగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మసీదు ప్రతినిధులకు 10 వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి పిట్టల నరేష్ ముదిరాజ్, వేముల సంతోష్ రెడ్డి స్వీట్ హౌస్ రాజు మాస శేఖర్, రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ సంగీత గౌరీశం

రాజేంద్రనగర్ డిసెంబర్ 15 (యదార్థవాది) అత్తాపూర్ డివిజన్ భూపాల్ రెడ్డి నగర్ జలాల్ బాబా నగర్ ప్రజల విజ్ఞప్తి మేరకు అత్తాపూర్ కార్పొరేటర్ సంగీతగౌరీశం కర్ ఆయాప్రాంతాల్లో పర్యటించారు.డ్రైనేజీ వ్యవస్థ సమగ్రంగా లేనందున దోమలు పందుల బెడదతో అనారోగ్య బారిన పడుతున్నామని కార్పొరేటర్ వద్ద అవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి రహదారుల నిర్మాణం చేపట్టవచ్చని అటవీశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్పొరేటర్ కు చెప్పారు. ఈ విషయాన్ని గతంలో జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తే తమ పరిధిలో లేదని చేతులు ఎత్తేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లామని అయినను ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అటవీశాఖ పరిధిలో భూపాల్ రెడ్డి నగర్ జాలాల్ బాబా నగర్ ఉన్నందున సరైన మౌళిక సదుపాయాలు కల్పించలేక పోతున్నామని కార్పొరేటర్ స్పష్టం చేశారు.వీలైనంత త్వరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రావుల జగన్ బస్తీ వాసులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, డిసెంబర్ 16 (యదార్థవాది) : క్రైస్తవుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన క్రిస్మస్ కానుకలను మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ లోని బేతేల్ ఫెలోషిప్ చర్చిలో ఆయన పంపిణీ చేశారు. సెమీ క్రిస్మస్ పురస్కరించుకుని డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టి వాటిని విజయవంతంగా అర్హులైన పేదలకు అందజేస్తున్నారని తెలిపారు. తెలంగాణ సర్కారు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే హన్మంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ సుకుమార్, సి ఓ ధనశ్రీ, నాయకులు పిట్ల శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు,మోహన్ రెడ్డి,గంగాధరి కృష్ణ,శ్రీనివాస్,గణేష్,ఉషశ్రీ,బాలకృష్ణ గుప్తా, సంజయ్, కన్నా, పాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆడ శిశువుని కాపాడుదాం సృష్టిని రక్షిద్దాం

గోకవరం, డిసెంబర్ 16 (యదార్థవాది) : గోకవరం మండలం వీరలంకపల్లిలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల అడాలసెంట్ బాలికలకు సేవ్ ది గర్ల్ పి.సి.పి.ఎన్. డి.టి యాక్ట్ అనే అంశము గురించి ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు, హెచ్.ఈ. శైలజ గర్భస్థ పిండము లింగమును తెలిసికొనుట చట్టరీత్య నేరమని చాలామంది ఈ విషయాలను గమనించి తోటి వారికి చెప్పి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని లింగ సమానత్వం గురించి అవగాహన కల్పించి ఆడ శిశువును కాపాడుదామన్నారు. సృష్టిని రక్షించుదామ్ అనే నినాదంతో పాఠశాల లోని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.రమ్యశ్రీ, హెల్త్ సూపర్ వైజర్ అశోక్, హెల్త్ అసిస్టెంట్ పవన్, ఏ.ఎన్.ఎమ్ సూర్యకాంతం, ఆశాకార్యకర్తలు పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు

మెదక్, డిసెంబర్ 16 (యదార్థవాది) పిల్లుట్ల ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న 2002-03బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు స్నేహానికి ఇస్తున్న విలువతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వాళ్ళు ప్రతినిత్యం ఒకరి బాగోగులు ఒకరు నిరంతరం తెలుసుకుంటూ ప్రతి శుభకార్యానికి వెళ్లడం తో పాటు ఎవరు ఆపద లో ఉన్న వారికి తోచిన సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారు. ఈ మధ్య వాళ్ళతో పాటు చదువుకున్న పిల్లుట్ల గ్రామానికి చెందిన జోగు మహేష్ అనారోగ్యం పాలు కావడంతో అతని పై ఆధారపడి ఉన్న అతని భార్య,ఇద్దరు పిల్లలు అతని తల్లి తినడానికి తిండి లేక సరైన వైద్యం చేయించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న అతని స్నేహితులు హుటాహుటిన అందరికి విషయం ఒకరి కి ఒకరు తెలుపుకొని వారికి తోచిన డబ్బును కూడ బెట్టి అతని ఇంటికి వెళ్లి అందించారు. మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పి అతనికి మరియు అతని కుటుంబానికి మనో ధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఆ మిత్రులు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

తెలంగాణ స్టేట్ ఫుడ్స్ కంపెనీ అంగన్ వాడి లకు ఆహార పదార్థాలు

మేడిపల్లి, డిసెంబర్ 16 (యదార్థవాది) : బోడుప్పల్ నగర పాలక సంస్థ సరిహద్దులో గల నాచారం డివిజన్ లోని తెలంగాణ స్టేట్ ఫుడ్స్ కంపెనీ అంగన్ వాడి లకు ఆహార పదార్థాలు, తయారు చేసి పంపిణీ చేసే నూతన యంత్రం పరికరాలను శుక్రవారం కార్మిక శాఖామంత్రి చామకూర మల్లారెడ్డి, శిశు సంక్షేమ శాఖామాత్యులు సత్యవతి రాతోడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎం.ఎల్.సి.సురభి వాణి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, జవహర్ నగర్ మేయర్ కావ్య కురుమ, మేడ్చల్ గ్రంథాలయం చైర్మన్ దయాకర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ,11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య,సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన కలెక్టర్

శ్రీకాకుళం, డిసెంబర్ 16 (యదార్థవాది) : క్రీడల్లో జోన్ నుండి రాష్ట్ర స్థాయిలో నెంబర్ వన్‌గా నిలవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అభిప్రాయ పడ్డారు. శుక్రవారం కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాలు-2022ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాలీబాల్ పోటీల్లో ఆరు జిల్లాలకు చెందిన మహిళలు, పురుష క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో నార్త్ కోస్ట్ రాష్ట్ర స్థాయిలో ముందుం డాలన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా శాప్ ద్వారా ప్రైజ్ మనీ టోర్నమెంట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఒక్కో జోన్ కి ఒక్కో క్రీడను ఎంపిక చేయడం జరిగిందని, అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడానికి ఎంపిక చేసినట్లు వివరించారు. క్రీడాకారులు క్రీడా చైతన్యంతో క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలకు ఏ విధమైన గుర్తింపు వచ్చిందో ప్రతీ క్రీడాకారునికి ఆ విధమైన గుర్తింపు రావాలని అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు పోటీ పడే మనస్తత్వం ఉండాలన్నారు. ఈ రోజుల్లో ప్రో కబడ్డీ, వాలీబాల్ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ శాఖల్లో క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో సచివాలయంలో ఎంతోమంది క్రీడాకారుల కోటాలో సచివాలయంలో ఉద్యోగాలు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సిఈఓ ప్రసాదరావు, డిపిఆర్ఓ కె. బాలమాన్ సింగ్, కార్యదర్శి పి. సుందరరావు, డిఎస్డీఓ మాదురీలత, వివిధ పిడి, పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో

గణిత శాస్త్రంలో పోటీలు

పాలకుర్తి, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఈనెల 22 న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాలకుర్తి పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మీడియం నుండి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాలకుర్తి మండల గణిత ఫోరం అధ్యక్షులు ఓరుగంటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో రాణించడం వల్ల నిజజీవిత సమస్యలను సులభంగా పరిష్కరించగలుగుతారని అన్నారు. పాలకుర్తి మండల నోడల్ ఆఫీసర్ ఎన్ యాకయ్య మాట్లాడుతూ గణిత ఫోరం ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థా పకులు విద్యా ప్రదాత గంటా రవీందర్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో గణితం అంటే భయం పోయి ఆసక్తి పెరుగుతుంద న్నారు ఈ సందర్భంగా విజేతలకు తన సొంత ఖర్చులతో బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో మండల గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి టి.నిర్మల, గణిత ఉపాధ్యాయులు వెంకటయ్య, దయాకర్, సురేందర్ రెడ్డి, దీప,విజయ్ కుమారి ఆరేందర్ పాల్గొన్నారు.

కుంచె పట్టిన తిరుపతి మేయర్ శిరీష

తిరుపతి, డిసెంబర్ 16 (యదార్థవాది) : వృత్తి ప్రవృత్తి ఆసక్తి, ఇలా ఎన్నో రూపాలలో సేవలందిస్తున్న తిరుపతి నగర తొలి మహిళ మేయర్ డాక్టర్.శిరీష కుంచె పట్టి బొమ్మలేశారు. వృత్తి రీత్యా వైద్యురాలైన ఆమె రాజకీయ అరంగేట్రంతో మేయర్ గా సేవలందిస్తున్నారు. నగర నిర్మాణం, అభివృద్ధిలో తనదైన ముద్రను వేస్తూ ప్రభుత్వ ప్రోత్సాహం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సహకారంతో నగర సుందరీకరణకు సగిషీలు చెక్కుతున్నారు. ఆధ్యాత్మిక నగరంలో యాత్రికులను ఆకర్షించే విధంగా ప్రజలకు ప్రశాంతతను కలుగజేసే విధంగా పెయింటింగ్స్ వేయిస్తున్నారు. బ్యూటిఫికేషన్ లో భాగంగా ప్రముఖ మార్గాలలో ఉన్న గోడలకు కుడ్యచిత్రాలు ఏర్పాటు చేశారు. పలు గోడలకు పురాణ ఇతిహాసాలు, అందమైన కళారూపాలతో పెయింటింగ్స్ వేయిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్ సి రోడ్డులోని అండర్ బ్రిడ్జి గోడలకు వేయిస్తున్న పెయింటింగ్స్ ను ఆమె పరిశీలించారు. కళాకారులతో చేతులు కలుపుతూ కుంచె చేత పట్టి తుది మెరుగులు దిద్దారు. కళాకారులను ప్రోత్సహించారు. నగర పాలక సంస్థ ఆశయాలను పెయింటర్స్ కు తెలియజేసి అందమైన చిత్రాలను వేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రజల సేవకై పని చేస్తున్న మేయర్ కుంచె చేతపట్టిన చిత్రం కార్మికులకు ప్రోత్సాహకరంగా మారింది.

ఏపి బిషప్స్ ఐక్య క్రిస్మస్ సెలబ్రేషన్స్

ఏపి.బిషప్ ల చైర్మన్ డాక్టర్ వై.ప్రవీణ్

తిరుపతి, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఆంధ్ర ప్రదేశ్ డిసెట్ కౌన్సిల్ ఐక్య క్రిస్మస్ సెలబ్రేషన్స్ శుక్రవారం చైర్మన్ వై ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రిస్మస్ సంబరాలు ఆంధ్రప్రదేశ్లోని 26 జిల్లాలు కలిపి 4 డివిజన్ లుగా చేసి ఏపి. బిషప్కౌన్సిల్ గ్రాండ్ ఐక్య క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. అంబెడ్కర్ కోనసీమ డివిజన్లో కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, తూర్పుగోదావరి, పచ్చిమగోదావరి, అమలాపురం, ఈనెల 7న ఉత్తరాంధ్ర డివిజన్ విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, మన్యం పార్వతిపురం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డిసెంబర్ 8న పల్నాడు గుంటూరు డివిజన్ గుంటూరు, ఎన్టీయార్ విజయవాడ,కృష్ణ, ప్రకాశం,నెల్లూరు,పల్నాడు, ఒంగోలు, 12న రాయలసీమ డివిజన్ కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు, నంద్యాల, అన్నమయ్య రాయచోటి, పుట్టపర్తి సత్యసాయి, బాలాజీ తిరుపతి. ఆంధ్ర ప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ యునైటెడ్ గ్రాండ్ ఐక్య క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాలుగు తీర్మానాలు చేసిన ఏపి.బి.సి కౌన్సిల్ దేశములోనే ఎక్కడ లేనివిధంగా సిఎం.జగన్ మోహన్ రెడ్డి పాస్టర్ల కు గౌరవ వేతనం ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారని వారికి బిషప్స్ కౌన్సిల్ తరుపున యావత్ సమాజం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలని కోరుచున్నాము అలా జరగని పక్షంలో ప్రభుత్వ ధర కేటాయిస్తే ఆ స్థలమును కౌన్సిల్ ద్వారా చైర్మన్ యలమంచిలి ప్రవీణ్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా వున్నారని తెలిపారు. ఏపి.బి.సి చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ గౌరవ అధ్యక్షులు బిషప్ ఎమ్.రత్నకుమార్, రాష్ట్ర అధ్యక్షులు బిషప్ యజ్ఞల బాల రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు, ట్రెజరర్ బిషప్ రెబ్బ విక్టర్ పాల్, జాయింట్ సెక్రటరీ బిషప్ సి.హెచ్.మోసెస్, జాయింట్ ట్రెజరర్ బిషప్ జగ్బీవన్ రావు, ఈసీ మెంబర్ ఏపీబీసీ కార్యవర్గాన్ని ప్రకటించారు.రాష్ట్రంలో మందిర నిర్మణములు జరిగించాలని కొన్ని ఆంక్షలు సవరించాలని, మరికొంతమంది అప్లై చేసుకోవటానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సి హెూదా ప్రకటించాలని అసెంబ్లీ లో తీర్మానం చేసి ఢిల్లీ కి పంపాలని తద్వారా ఈ బిల్లుకు ఆమోదం లభిస్తుందని బిషప్స్ కౌన్సిల్ కార్య వర్గం ఆశ భావం వ్యక్తం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర బిసాప్ సెంట్రల్ కమిటీ లీడర్ బిషప్ డా ,, ఇమ్మానుయేల్నందాల జిల్లా అధ్యక్షులు బిషప్ శాంతి శేఖర్, కడప జిల్లా అధ్యక్షులు బిషప్ దేనియల్ కృష్ణ దాస్ ,పుట్టపర్తి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బిషప్ వాసు, అనిల్ కాంత్ బిషప్ ఫిలిప్ ,బిషప్ దేవన్న, బిషప్ శామ్యూల్ బాబు, బిషప్ రాజ్ కుమార్ ,బిషప్ జయరాజు, సీనియర్ పాస్టర్లు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు

- రామానుజ పల్లిలో రూ.1.16 కోట్లతో అభివృద్ధి పనులు
- మహా పాదయాత్రలో ఎంపీపీ మోహిత్ రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 16 (యదార్థవాది) : సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందించడం చారిత్రాత్మకమైన అంశమని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ పరిధిలోని గొల్లపల్లి, రామానుజ పల్లి పంచాయతీలలో గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్లపల్లి పంచాయతీలో ఎంపీపీ మోహిత్ రెడ్డికి వైస్ ఎంపీపీ విడదల మాధవ రెడ్డి, సర్పంచ్ రవి ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు రామానుజ పల్లి పంచాయతీ పర్యటించిన ఎంపీపీ ప్రజలతో మమేకమయ్యారు. ప్రజలు ఆత్మీయంగా హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ప్రజా సంక్షేమానికి నిరంతరంగా శ్రమిస్తున్న సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. అలాగే ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న, ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆదరించాలని విన్నవించారు. ప్రజలు సైతం తమ ఓటు వైఎస్సార్ పార్టీకే వేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఎంపీపీ వెంట వివిధ విభాగాల అధికారులు, సచివాలయం సిబ్బంది నడిచారు. పంచాయతీలలో రామాలయం, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం మోహిత్ రెడ్డి మహా పాదయాత్రను ప్రారంభించారు. గొల్లపల్లి పంచాయతీ ఎస్టీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ కావాలని ప్రజలు కోరారు. అలాగే కాలువల ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారు. రామానుజ పల్లిలో కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఎంపీపీ సానుకూలంగా స్పందించి వినతులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడదల మాధవ రెడ్డి, చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ లు రంగయ్య, బాలసుబ్రమణ్యం, గోపాల్ రెడ్డి, ఇతర నాయకులు పుండరీకం, చెంచురెడ్డి, చెంగా రెడ్డి, రామానుజ పల్లి సర్పంచ్ లీలా రాణి, ఉప సర్పంచ్ శేఖర్, మునిరెడ్డి, శేఖర్, రామిరెడ్డి, మోహన్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు

జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్

గోకవరం, డిసెంబర్ 16 (యదార్థవాది) : గోకవరం మండలంలో ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ తెలిపారు. వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు పార్టీ కోసం చక్కగా కృషి చేస్తున్నరని అన్నారు. పార్టీలో ఎటువంటి విభేదాలు లేవని, అందరు సఖ్యతగా ఉన్నామని చెప్పారు. గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలే పార్టీకి బలం అని, వారికి ఎప్పుడు అండగా ఉండి, వారి ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు.జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గోకవరం మండలం విషయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, త్వరలో సంత మార్కెట్ పనులు, ప్రభుత్వ హాస్పిటల్ పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. గోకవరంలో ఖచ్చితంగా డిగ్రీ కాలేజీ నిర్మిస్తామని తెలిపారు.ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని చెప్పారు.

అల్వాల్ అభివృద్ధికి సహకరించాలి

అల్వాల్, డిసెంబర్ 16, (యదార్థవాది) : అల్వాల్ సర్కిల్ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. శుక్రవారం ఆయన అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎస్ ఎన్ డి పి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అల్వాల్ సర్కిల్ అభివృద్ధి కావాలంటే కాలనీవాసుల మద్దతు కావాలని కోరారు. వారి సహకారంతో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయిస్తామని ఆయన కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసి నాగమణి, తహసిల్దార్ నాగమణి, ఎస్ ఎన్ డి పి డి ఈ పవన్ కుమార్, ఏ ఈ ఈ పృథ్వి, జిహెచ్ఎంసి అధికారులు డి ఈ ప్రశాంతి, ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల, స్థానిక నాయకులు నాగేశ్వరరావు, హరిబాబు, బలవంత రెడ్డి, డాక్టర్ బలయ్య, అంజిరెడ్డి, ఉదయ్ కుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు

బస్సు ఢీకొని సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మృతి

ఉప్పల్, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ముందు జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేకల లిఖిత్ రెడ్డి (24) పోచారం లోని ఇన్ఫోసిస్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. దిల్ షుక్ నగర్ సంధ్యారెడ్డి బాయ్స్ హాస్టల్ లో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం అతని మిత్రుడైన మచ్చ నవీన్ తో కలిసి పోచారంలోని ఇన్ఫోసిస్ కు బయలుదేరారు. ఉప్పల్ ప్రధాన రహదారి ఉప్పల్ ప్రెస్ క్లబ్ ముందు రోడ్డుపై వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మేకల లిఖిత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా మచ్చ నవీన్ కు తీవ్ర గాయాలుగా స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మారెడ్డి ఆశీస్సులు అందుకున్న నిరంజన్ చారి

ఉప్పల్, డిసెంబర్ 16 (యదార్థవాది) : ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు బాషపల్లి నిరంజన్ చారి జన్మదినం సందర్భంగా శుక్రవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర, ఉప్పల్ నియోజక వర్గం నాయకులు బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో శామీర్పేట వినోద్ రెడ్డి, కమ్మ లక్ష్మణ్, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, రావుల నవీన్ గౌడ్, మంద శేఖర్ ముదిరాజ్, బూత్కూరి నరేష్ గౌడ్, బూత్కూరి రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ చారి సతీష్ చారి, సాయి రాజ్ రెడ్డి, మధు నరసింహ ఉప్పల్ బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష

తిరుపతి, డిసెంబర్ 16 (యదార్థవాది) : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ రోడ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమీషనర్ అనుపమ అంజలి బఏఎస్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్రస్తుతం జరుగుతున్న పనులు, తదుపరి కార్యాచరణ పై టౌన్ ప్లానింగ్, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో చర్చించారు, ఇందులో స్టాండింగ్ కమిటీ సభ్యులు నరసింహాచారి, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అడిషనల్ కమీషనర్ సునీత టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.